18 వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

గురువారం 6 ఫిబ్రవరి 2025 పేజీలు : 10

## డప్పు దరువు వేసిన ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 5)ః ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేవెళ్లలో బుధవారం డప్పుల దరువులతో ర్యాలీ నిర్వహించారు. డా.బీఆర్ అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావుపూలే, బాబు జగ్జీవన్‌రాం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ ర్యాలీలో స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య పాల్గొని డప్పు దరువు వేసి అందరిని ఉత్తేజపరిచారు. ఈనెల 7న నిర్వహిం చతల పెట్టిన లక్ష డప్పుల వెయ్యి గొంతుల ప్రదర్శన కార్యక్రమం వాయిదా పడింది. ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.



### కీసరగుట్ట బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహణకు

# కట్టుదిట్టమైన ఏర్పాట్లు




- చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి
- సామాన్య భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు
- అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 05)ః కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఫిబ్రవరి 24 నుండి మార్చి 1 వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో భక్తులకు అవాంతరాలు లేకుండా ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్. పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ వీసీ హాల్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మేడ్చల్ ఎంఎల్ఏ చామకూర మల్లారెడ్డితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 26న మహాశివరాత్రి సందర్భంగా భారీగా భక్తులు హాజరవుతారని, సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. 6-7 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఆలయ పరి సరాల్లో తాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్, ట్రాఫిక్, భద్రత తదితర అంశాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి సహ కారంతో అవస రమైన నిధులను కేటాయిస్తామని తెలిపారు. మిగతా 3లో

### ఫిబ్రవరి 4వ తారీఖు

## భారతదేశ చరిత్రలో నిలిచిపోతుంది..

- ఎస్సీ వర్గీకరణ బిసి 42% రిజర్వేషన్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ కే సాధ్యమైంది
- ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ ఎస్సీ వర్గీకరణ చేసిన పార్టీ కాంగ్రెస్
- చెల్లా నరసింహారెడ్డి చేవెళ్ల కాంగ్రెస్ ఇన్చార్జి భీం భరత్



మొయినాబాద్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 5) భారతదేశ చరిత్రలో ఫిబ్రవరి 5వ తేదీ సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ దినంగా ప్రజాస్వామ్యం ఏర్పడిన నాటి నుండి బడుగు బలహీన వర్గాలకు ఏ పార్టీ చేయలేనంత సామాజిక న్యాయంతో కాంగ్రెస్ పార్టీ చేసిందని చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్ అన్నారు బుధవారం రంగా రెడ్డి జిల్లా అధ్యక్షులు టి యు ఎఫ్ ఐ డి సి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ చల్ల నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నాడు బీసీలకు స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ అమలు వర్గీకరణ అమలు నిర్ణయాలను ప్రభుత్వం తీసుకున్న నేపథ్యంలో ఏర్పాటు చేసి భారీ ర్యాలీ నిర్వహించి మండల పరిధిలోని అజిత్ నగర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసి సీట్లు పంచుకోరు ఈ సందర్భంగా చల్ల నరసింహారెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ఇచ్చిన మాటను నెరవేర్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క గారికి మరియు గౌరవ మంత్రి మండలి కి తెలంగాణ ప్రజల తరుపున ముఖ్యంగా చేవెళ్ల నియోజక వర్గ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మిగతా 2లో

### ఆరు గ్యారంటీలను

# అమలు చేయాలి

- ఈ నెల 10న కోస్గిలో రైతు దీక్షను జయప్రదం చేయాలి
- మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



కొడంగల్, ఫిబ్రవరి 5 (మేజర్ న్యూస్) : ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం కొడంగల్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి పథకం హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం చెందిందని ఆరోపించారు. గత నెల 26న చంద్రవంచలో రైతు భరోసా అర్ధరాత్రి 12 గంటల నుంచి రైతుల ఖాతాల్లో జమ అవుతుందని చెప్పి రైతులను మభ్యపెట్టారన్నారు. అదే విధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లకు చట్టబద్ధత కల్పించాలన్నారు. మిగతా 3లో

### పార్టీ రిజర్వేషన్లు ఇవ్వడం కాదు

# ప్రభుత్వపరంగా రిజర్వేషన్లు ఇవ్వాలి

- మాజీ మంత్రి , ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి
- లబ్దిదారులకు కల్యాణలక్ష్మీ, షాదిముబార్ చెక్కులు పంపిణీ
- కళ్యాణ లక్ష్మీతో పాటు, తులం బంగారం ఎక్కడ
- కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన సబితారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 05): కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పార్టీ రిజర్వేషన్లు ఇవ్వడం కాదు ప్రభుత్వం పరంగా రిజర్వేషన్లు ప్రకటించాలని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు. కందుకూరు మండలంలోని పలుగ్రామాల లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదిముబాకర్ చెక్కులను బుధవారం మండల పరిషత్ సమావేశంలో అందించారు. అనంతరం మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వివాహం చేసుకున్న పెండ్లి కూతురుకు అండగా నిలబడానికి కళ్యాణ లక్ష్మి చెక్కుతో పాటు తులం బంగారం ఎప్పుడు ఇస్తారని నిలదీశారు. కందుకూరు మండలంలోని కులగణన సర్వేలో ఏఏ కులం ఎంత మంది ఉన్నారని మండల అధికారులను అడగగా మావద్ద వివరాలు లేవు ప్రభుత్వానికి సమర్పించామన చెపుతుండడంతో మతలబు ఏమిటని ప్రశ్నించారు. మిగతా 2లో

# ఫిబ్రవరి 4వ తారీఖు భారతదేశ చరిత్రలో నిలిచిపోతుంది..





**మొదటిపేజీ తరువాయి...** ఇందుకు సంపూర్ణంగా సహకరించి ప్రోత్సహించిన జాతీయ నాయకత్వానికి ముఖ్యంగా మాజీ ఏఐసీసీ అధ్యక్షులు లిరాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ బీమ్ భరత్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత దేశ చరిత్రలోనే నిర్ణయాత్మక నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ 2014 సంవత్సరంలో తీసుకుంది గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కొరకు అలుపెరగని పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగ పోరాటాన్ని గమనించి తెలంగాణ రాష్ట్రంలో మాదిగలు చేస్తున్న పోరాటం న్యాయపరమైనదేనని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు మరోసారి తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో దేశ చరిత్రలోనే నిలిచిపోయే మరో నిర్ణయాన్ని ఎస్సీ వర్గీకరణ బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర క్యాబినెట్ మంత్రివర్గం ఆమోదించడం చరిత్రలో నిలిచిపోయే ఘట్టమని ఆయన పేర్కొన్నారు..

తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరీ సతీష్ మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ రాష్ట్రం తీసుకొని నిర్ణయాలు కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన 13 నెలల్లోనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ చరిత్రలో నిలిచిపోయే మరో నిర్ణయాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకోవడం హర్షనీయమన్నారు గతంలో జనాభా లెక్కలు చేసిన టిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో ఓసి జనాభా ఎక్కువ ఉందని తప్పుడు లెక్కలు చూపించారని ఆయన తెలిపారు రాష్ట్రంలో మతోన్మాద పార్టీ బిజెపి బీసీలను వాడుకుంటూ మతాల మధ్య చిచ్చు పెడుతూ తమ పబ్బం గడుపుకుంటుంది తప్ప బీసీలకు చేసింది ఏం లేదన్నారు ఎస్సీ వర్గీకరణ బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లు ఆమోదం తెలుపుతున్న సమయంలో శాసనసభ నుండి ప్రతిపక్షాలు వాక్ అవుట్ చేసిన ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం జరగాలని సంకల్పంతో బిల్లును ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు అన్నారు ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీలకు బుద్ధి రావాలన్నారు ముఖ్యంగా బిజెపి పార్టీ కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేయడం మానే దేశ ఆర్థిక బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి రూపాయి కూడా కేటాయించని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్రానికి రావలసిన నిధులను తీసుకురావాలన్నారు ముఖ్యంగా శాసనసభలో ఆమోదం తెలిపిన ఎస్సీ వర్గీకరణ బిల్లు బీసీలకు పార్టీ 42% రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలిపేలా పార్లమెంటులో తమ వంతు పాత్ర పోషిస్తే తప్ప తెలంగాణలోని దళితులు ముఖ్యంగా బీసీలు క్షమించరన్నారు ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తమ్మలి మానేయ మండల పార్టీ ఉపాధ్యక్షులు మర్రి రవీందర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి కంచర్ల భాస్కర్ సర్పంచులు భద్రప్ప సత్యనారాయణ వెంకట్ రెడ్డి ఎంపీటీసీలు గణేష్ మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కేబుల్ రాజు బిక్షపతి ముదిరాజ్ హనుమంత్ యాదవ్ జంగారెడ్డి మహేందర్ రెడ్డి కాడిగళ్ల రాజు ఆంద్రూ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ నడిబొడ్డున లక్ష డప్పులు వెయ్యి గొంతులతో విజయభేరి

★పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు రండి... తరలిరండి.

★బాలాపూర్ బాబు జగ్జీవన్ రామ్ సంఘం సభ్యులు...



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 05): పద్మశ్రీ అవార్డు గ్రహీత అభినవ బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాదిగల ముద్దుబిడ్డ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు లక్షల డప్పులు వేల గొంతుకల సంస్కృతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఈనెల ఏడవ తారీఖునాడు చలో హైదరాబాద్ పిలుపులో భాగంగా బాలాపూర్ గ్రామస్తులు బాబు జగ్జీవన్ రామ్ సంఘం సభ్యులు యావత్ తెలంగాణ మాదిగలు రండి కదలి రండి విజయవంతం చేయండి అని పిలుపునిచ్చారు. పార్టీలకతీతంగా మాదిగల డప్పుల దండోరా ఎన్నో కార్యక్రమాలకు డప్పు కొట్టారు. మన బ్రతుకులు బాగుపడుటకు డప్పు కొట్టు సోదరా అని పిలుస్తున్నారు. బుధవారం ఫిబ్రవరి 7న మాదిగల సంస్కృతి కార్యక్రమాన్ని దిగ్విజయానికి బాలాపూర్ బాబు జగ్జీవన్ రామ్ వ్యవస్థాపకులు గౌరవ అధ్యక్షులు కొప్పుల రాజు, బాలాపూర్ మండల శాఖ అధ్యక్షులు గడ్డం వెంకటేష్, బాబు జగ్జీవన్ రావ్ సంఘం అధ్యక్షులు జొన్నాడ నరసింహారావు, ప్రధాన కార్యదర్శి తిమ్మిని గిరీష్, సలహాదారులు నీరుడు శ్రీరాములు పగడాల ఉమేష్ లు కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... మాదిగల దండోరు సంస్కృతి కార్యక్రమాలను ఊరువాడ ఏకమై దండు కట్టి మన సంస్కృతి కార్యక్రమాలను దిగ్విజయం చేద్దాం అన్నారు. కుల గణ వర్గీకరణలో ప్రతి ఒక్కరు సహకరిస్తున్న అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రధాని మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన బీజేపీ నాయకులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 05) : కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఆమోదయోగ్యమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగిందని రాష్ట్ర నాయకులు టి.అంజన్ కుమార్ అన్నారు. ఈ మేరకు నార్సింగి మున్సిపాలిటీలో నార్సింగి మున్సిపాలిటీ అధ్యక్షుడు మెండే నాగేష్ ఆధ్వర్యంలో నార్సింగి, మంచిరేవుల కూడలిలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర నాయకులు టి.అంజన్ కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం చేసే విధంగా రూ.12 లక్షల వరకు పన్ను మినహాయించిందన్నారు. రైతులకు పెట్టుబడి సాయానికి లోన్లు రూ.5 లక్షలకు పెంచుతూ, వివిధ వర్గాలకు అనుకూలంగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌కు ప్రధాని మోడీ క్షీరాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, మాజీ అధ్యక్షులు భిక్షపతి, ప్రభాకర్, అనిల్ కుమార్, శివరాజ్, అరవింద్, జైదీప్, జైపాల్‌రెడ్డి, వెంకటేష్, రవి యాదవ్, చెన్నయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే రేపటికి ఉజ్జ్వల భవిష్యత్

★కెనరా బ్యాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అక్షయ మూర్తి

★రాచులూరు ఉన్నత పాఠశాలకు 30 వేల వస్తువులు అందించిన కెనరా బ్యాంక్




కందుకూరు, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 05): విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే ఉజ్జ్వల భవిష్యత్ ఉంటుందని కెనరా బ్యాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అక్షయమూర్తి అన్నారు. మండలంలోని రాచులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కెనరా బ్యాంక్ సహకరంలో 30 వేలు విలువగల అలుమారాలు బుధవారం ప్రధానోపాధ్యాయులు ఎం.దేవేందర్‌రెడ్డి, రాచులూరు బ్యాంక్ మేనేజర్ కరుణాకర్‌ల ద్వారా అందించారు. ఈసందర్భంగా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వం పాఠశాలలకు దాతల సహకారం ఎంతో అవసరమని వాటి విద్యార్థులకు మౌలిక సదుపాయాలు అందించిన వారముఅవుతామని, కెనరా బ్యాంక్ వారికి ధన్యవాదాలు తెలిపారు.

## పార్టీ రిజర్వేషన్లు ఇవ్వడం కాదు

# ప్రభుత్వపరంగా రిజర్వేషన్లు ఇవ్వాలి

**మొదటిపేజీ తరువాయి...** మీ సర్వే మండల నాయకుల ముందు పెడితే వారి గ్రామాలలో ఏఏ కులం ఎంతమంది ఉన్నారో మీరు ఇచ్చిన వివరాలు సరిగా ఉన్నాయా లేదా గుర్తిస్తారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బీసీలకు ఇస్తామన్న 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, యువతకు ఉద్యోగాలు, సీట్లు వస్తాయన్నారు. జనవరి 26 న ఇస్తామన్న రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, సంపూర్ణంగా ఋణ మాఫీ, మహిళలకు 2500 లు ఎక్కడకి పోయావని నిలదీశారు. ఏవి ఇవ్వకుండా బూటకపు మాటలతో కాలయాపన చేస్తున్నారని ప్రభుత్వం మండపడ్డారు. కార్యక్రమంలో తాహసీల్దార్ గోపాల్, ఎంపీడీవో సరిత, సింగిల్ విండో చైర్మన్ చంద్రశేఖర్, డీసీబీబీ డైరెక్టర్ పొట్టి ఆనంద్, మాజీ మార్కెట్ మాజీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి,మండల అధ్యక్షుడు జయేందర్, సీనియర్ నాయకులు కాకి దశరథ ముదిరాజ్, లక్ష్మీనర్సింహారెడ్డి, సామమహేందర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, కాకి రాములు, తాండ్ర ఇందిర, మేఘనాథ్‌రెడ్డి,బ్రాహ్మణపల్లి శేఖర్‌గుప్త, పొలమోని అశోక్, సరికొండ వెంకటేష్, బర్కం వెంకటేష్, కొండల్‌రెడ్డి దర్శన్‌రెడ్డి,తాళ్ల కార్తిక్, ఉదయ్, నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# పూటకో మాట మాట్లాడుతున్న కెఎల్ఆర్

## బీజేపీ మండల అధ్యక్షులు యాదీష్



మహేశ్వరం, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 05): మహేశ్వరం ప్రాంతంపట్ల ఏమాత్రం అవగాహన లేకుండా కాంగ్రెస్ పార్టీ నాయకుడు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ప్రజల అయోమయం చెందుతున్నారని బీజేపీ మండల అధ్యక్షులు టి.యాదిష్ విమర్శించారు. బుధవారం ఆయన పత్రిక ప్రకటనలో తెలుపుతూ.. కేఎల్‌ఆర్ రోజుకో మాట్లాడుతూ... మహేశ్వరంను ఒకసారి మున్సిపాలిటీ అని, మరోసారి మహాకార్పోరేషన్ అని చెప్పి ప్రజలను మభ్యపెడుతన్నారని అన్నారు. ఫోర్త్ సిటీలో మహేశ్వరం మహర్ధశ తిరుగుతందని అర్ధం లేని మాటలు మాట్లాడుతూ ప్రజలను ఇంకెన్నాళ్ళు మోసం చేస్తారని మండపడ్డారు. కాంగ్రెస్ నాయకులు స్థానిక ఎన్నికల ముందు గ్రామ పంచాయతీలో మాజీ సర్పంచ్‌ల పెడింగ్‌బిల్లులు ఇచ్చిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని యాదీష్ డిమాండ్ చేశారు. ఒకటిన్నర సంవత్సరాలు గడచిన ఇప్పటివరకు గ్రామాలలో అభివృద్ధికి కుటుంపడిందన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పే సమయం కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలం గడుపుతుందని దుయ్యబట్టారు.

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు పెద్దపీట

★బీజేపీ మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి

★ప్రధాని మోడి చిత్రపటానికి పాలాభిషేకం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 05): కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి పెద్దపీట వేసిందని బీజేపీ మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి అన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో తెలంగాణకు పెద్దమొత్తంలో బడ్జెట్ కేటాయించినందుకు బుధవారం కందుకూరు మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోడి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతులను ఆదుకునే విధంగా కేంద్ర బడ్జెట్ కేటాయించడం సంతోషంగా ఉందన్నారు. చిన్న వ్యాపారులను ప్రొత్సహించే విధంగా ఉందని, పేద బడుగుబలహీన వర్గాల గౌరవంగా బతికే విధంగా కేటాయించడం హర్షణీయమన్నారు. రాష్ట్రంలోని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు నిజాలు తెలుసుకోకుండా కేంద్ర బడ్జెట్‌పై అనవసర రాద్ధాంతం చేయడం మంచిది కాదని అంజిరెడ్డి హితవు పలికారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు జగదీశ్వర్‌రెడ్డి, సీనియర్ నాయకులు నల్లబోలు నర్సింహరెడ్డి మాజీసర్పంచ్, ఎంపీటీసీలు గౌర ప్రభాకర్, బక్క మల్లేష్, మండల ఉపాధ్యక్షుడు అంబటి యాదగిరి, కిసాన్‌మోర్చ మండల అధ్యక్షుడు కళ్ళెం చెన్నారెడ్డి,కృష్ణగౌడ్, కుమార్ అంబటి కృష్ణ,చెన్నయ్య, యువమోర్చ నాయకులు వరుణ్, మామిళ్ళ ప్రవీణ్, సామల దయాకర్‌రెడ్డి, మల్లేష్, శ్రీశైలం, ప్రవీణ్, అంజనేయులు, నర్సింహ, పాండు, డిల్లి అనిల్, హరికృష్ణ, బూత్ అధ్యక్షులు శేఖర్, మహేష్, రామకృష్ణ, శ్రీనివాస్ నాయక్,రాజు నాయక్, సాయి నరేందర్, అనంత్, మహేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కీసరగుట్ట బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహణకు

# కట్టుదిట్టమైన ఏర్పాట్లు



**మొదటిపేజీ తరువాయి...** భక్తుల సౌకర్యం కోసం ప్రత్యేక చర్యలు:

జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ మాట్లాడుతూ, భక్తుల కోసం 6 క్యూ లైన్లలో 3 క్యూ లైన్లు సామాన్య భక్తులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని, శీఘ్ర దర్శనం, అభిషేకం టిక్కెట్లు ఆన్లైన్‌లో అందుబాటులో ఉంచాలని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందించడంతో పాటు పారిశుద్ధ్య కార్మికుల ద్వారా ఆలయ ప్రాంగణం శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేకంగా స్థలాలను గుర్తించి బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి శాఖ అధికారులను, ఆలయ పరిసర ప్రాంతాల్లో మరుగుదొడ్లను మరమ్మతులు చేసి అవసరమైన చోట తాత్కాలిక టాయిలెట్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రహదారి వెంట నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని, విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను సూచించారు.

భద్రత, ట్రాఫిక్ నియంత్రణపై కట్టుదిట్టమైన ఏర్పాట్లు:

డిసిపి పద్మజ మాట్లాడుతూ పోలీసు శాఖ పూర్తి బందోబస్తు ఏర్పాటు చేసి, సమన్వయంతో సమీకృత కంట్రోల్ రూమ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కొలనులో భక్తుల స్నానం కోసం గజ ఈతగాళ్లను మోహరించాలని మత్స్య శాఖ అధికారులను, అగ్నిమాపక సిబ్బందితో ఫైర్ ఇంజిన్‌ను అందుబాటులో ఉంచాలని సూచించారు. భక్తుల రవాణా కోసం అదనపు బస్సులు, వయోవృద్ధులు, దివ్యాంగుల కోసం ఉచిత ఆటోలు, షటిల్ బస్సులు అందుబాటులో ఉంచాలని ఆర్టీసీ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, కీసర ఆర్డిఓ వెంకట ఉపేందర్ రెడ్డి,డిసిపి పద్మజ,కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్ యాదవ్, ఏఎంసి ఛైర్మన్ బి.నర్సింలు యాదవ్, ఆలయ ఛైర్మన్ తటాకం నారాయణ శర్మ,ఫౌండర్ ట్రస్టీ సభ్యులు ఉమాపతి శర్మ,నాగలింగం శర్మ, మరియు భాను చందర్ శర్మ,అభిలాశ్ శర్మ,లక్ష్మణ్ శర్మ, ఆలయ ఈఓ కట్టా సుధాకర్ రెడ్డి, పోలీసు అధికారులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలను

# అమలు చేయాలి

**మొదటిపేజీ తరువాయి...** ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించడంతో ఈ నెల 10న కోస్గిలో బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో రైతు దీక్షను చేపట్టనున్నట్లు తెలిపారు. రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని తెలిపారు. రైతు దీక్షకు రైతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం రైతు దీక్ష పోస్టర్‌ను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మధుసూదన్‌యాదవ్, మధుసూదన్‌రెడ్డి, యం.కృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, కోట్ల యాదగిరి, రమేశ్‌బాబు, నవాజుద్దీన్, ఫయీమోద్దీన్, సురేశ్‌గౌడ్, శ్రీనివాస్, కోట్ల మహిపాల్, మహేందర్‌రెడ్డి, రవీంద్రచారి, భీములు, నర్మద కిష్టప్ప, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## లక్షల డప్పులు వేలగొంతుకల ప్రదర్శన వాయిదా



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 05)ః ఫిబ్రవరి 7న చేపట్టాల్సిన వేల గొంతుల లక్ష డప్పుల సాంస్కృతిక మహాప్రదర్శనను వాయిదా వేస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ అధినేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ప్రకటించారు. కనుక ఈ విషయాన్ని మాదిగ, మాదిగ ఉప కులాలు గమనించాలని ఎస్సీ వర్గీకరణకు శాసన సభ ఆమోదం చేసిన నేపథ్యంలో దానిలో జరిగిన లోపాలను సవరించాలని ప్రభుత్వానికి దోమ మండల ఎమ్మార్పీఎస్ కమిటీ అధ్యక్షులు ఆర్.బందయ్య తెలిపారు.



ఎంఎల్‌ఎచ్‌పి పోస్టులకు ఎంపికైన 14 మంది అభ్యర్థులకు గాను 9 మంది కౌన్సిలింగ్‌కు హాజరు కాగా వారికి నియామక పత్రాలు అందజేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ. వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 05)ః

## దేశవ్యాప్తంగా కులగణన జరపాలని


## బీసీ హక్కుల సాధన సమితి డిమాండ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 05)ః దేశవ్యాప్తంగా కుల గణన నిర్వహించాలని బీసీ హక్కుల సాధన సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు మేడ్చల్ జిల్లా బీసీ హక్కుల సాధన సమితి బుధవారం జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టింది. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి కి వినతిపత్రం అందజేసింది. కుల గణన నిర్వహించి, జనాభా ప్రాతిపదికన తగిన వాటా కల్పించాలని సమితి నేతలు తమ వినతిలో కోరారు. ఈ కార్యక్రమంలో సమితి జిల్లా అధ్యక్షుడు దశరథ్, కార్యదర్శి యాదయ్య, ఇతర సభ్యులు సాయిలు గౌడ్, జంగయ్య, ప్రమీల, గిరిజ, లక్ష్మి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కరెంటు షాక్‌తో హెల్పర్‌కు గాయం...

### – వైద్య చికిత్స నిమిత్తం తాండూరుకు తరలింపు



పెద్దేముల్ , మేజర్‌న్యూస్(పిబ్రవరి 05): వ్యవసాయ ట్రాన్సవద్ద పీజులు వేస్తుండగా కరెంటు షాక్ తగిలి ఎల్పర్‌కు గాయం అయిన సంఘటన బుదవారం పెద్దేముల్ మండలంలో చోటుచేసుకుంది. విద్యుత్ అధికారులు తెలపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దేముల్‌కు చెందిన ఎల్పర్ మైబుబల్లి మండల కేంద్రంలో ఓ రైతు వ్యవసాయ పోలం వద్ద ఉన్న ట్రాన్సఫార్మర్‌కు ఫీజులు పోవడంతో సబ్‌స్టేషన్ నుండి యల్‌సీ తీసుకోకుండా ఫీజులు వేస్తుండగా కరెంటు షాక్ తగలడంతో మైబుబ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న పెద్దేముల్ లైన్‌మెన్ చందు సంఘటన స్థలంకు వెల్లి ఉన్నతాధికారులకు విషయంను తెలియచేశాడు. వెంటనే వైధ్య చికిత్స నిమిత్తం తాండూరుకు తరలించారు. ప్రస్తుతం పరిస్థితి నిలకడగా ఉందని పెద్దేముల్ విద్యుత్ ఏఈ రఘువీర్ తెలియచేశాడు. సబ్ స్టేషన్ నుండి యల్‌సీ తీసుకోకుండా ఫీజులు వేయడం వల్ల కరెంటు షాక్ తగిలిందని అధికారులు తెలియచేశారు.

## ఇంట్ గ్రెటెడ్ వేస్టు ప్రాసేసింగ్ యూనిట్ పార్కును సందర్శించిన కె.పట్టాభిరాం





మేడిపల్లి ,మేజర్ న్యూస్( ఫిబ్రవరి 05):స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ కె. పట్టాబిరాం పీర్జాదిగూడ నగర పాలక సంస్థలో గల ఇంటి గ్రెటెడ్ వేస్టు ప్రాసెసింగ్ యూనిట్ పార్కును బుధవారం సందర్శించారు. ఈ మేరకు పీర్జాదిగూడ నగర పాలక సంస్థ పరిధిలో వేస్టు ప్రాసెసింగ్ యూనిట్లో లో జరిగె వివిధ పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. తడి చెత్తతో బయోమాస్ బ్రికెట్లు,కంపోస్టు తయారీ జరిగే మిషనరీలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డ్రైవేస్టు రీసైక్లింగ్ పార్కును విజిట్ చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ త్రిలేశ్వర్ రావు.డీఈ సాయినాగౌడ్,మురళి, మేనేజర్ ఉమాకాంత్ ప్రాజెక్ట్ మేనేజనర్ సుధా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అలియా బాద్ చౌరస్తాలో ప్రజా ప్రభుత్వానికి పాలాభిషేకం

### బండి శ్రీకర్ రెడ్డి పిలుపు



శామీర్‌పేట,మేజర్ న్యూస్( ఫిబ్రవరి, 05): బీసీ కుల గణన, ఎస్సీ వర్గీకరణ బిల్లులు అసెంబ్లీలో ఆమోదించిన సందర్భంగా శామీర్‌పేట మండలం అలియా బాద్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వానికి పాలాభిషేకం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శామీర్‌పేట మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షుడు బండి శ్రీకర్ రెడ్డి మాట్లాడుతూ... మండలంలోని కాంగ్రెస్ కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం

### వర్కింగ్ ప్రెసిడెంట్ వారాల సిరాజుద్దీన్



మోమిన్‌పేట్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 05)ః తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళుతుందని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వరాల సిరాజుద్దీన్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని టేకులపల్లి గ్రామంలో రూ. 10 లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చొరవతో గ్రామాలకు నిధులు మంజూరు అవుతున్నాయని అన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో సిసి రోడ్డు అంతర్గత రోడ్ల మురుగు కాలువలు మంచినీటి సరఫరా తదితర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మహేందర్ నాయకులు రవి మాజీ సర్పంచ్ పరమయ్య బిల్యా నాయక్ పాండు శ్రీకాంత్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు, వేయి గొంతుకలు వాయిదా

కొడంగల్, ఫిబ్రవరి 5 (మేజర్ న్యూస్): ఈ నెల 7న హైదరాబాద్‌లో చేపట్టాల్సిన లక్ష డప్పులు, వేయి గొంతుకలు మహా ప్రదర్శనను వాయిదా వేస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ప్రకటించినట్లు కొడంగల్ పట్టణానికి చెందిన ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎస్.సోమశేఖర్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విషయాన్ని మాదిగ, మాదిగ ఉప కులాలు గమనించాలని కోరారు. కార్యక్రమం నిర్వహించే తేదిని తిరిగి ప్రకటించడం జరుగుతుందని తెలిపారు.

## బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ నూతన కార్యాలయం నేడే ప్రారంభం





గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 05) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ నూతన కార్యాలయాన్ని రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్, రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ చేతుల మీదుగా ప్రారంభం కానుంది. ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కార్పోరేషన్ నూతన భవనానికి రూ.12.82 కోట్ల రూపాయల మున్సిపల్ నిధులతో 32.250 చదరపు అడుగుల లోపు రెండు అంతస్తుల నిర్మాణం చేపట్టారు. ఈ భవనం కింద అంతస్తులు ప్రజల ఫిర్యాదులు తీసుకునే సెక్షన్, కమిషనర్ కార్యాలయం, రెవెన్యూ కార్యాలయం, టౌన్ ప్లానింగ్ కార్యాలయాలను ఏర్పాటు చేశారు. పై అంతస్తులో ఇంజనీరింగ్ విభాగం, మేయర్ డిప్యూటీ మేయర్ కార్యాలయాలతో పాటు కౌన్సిల్ హాల్, ప్రజా ప్రతినిధుల వెయిటింగ్ హాల్ నిర్మించారు. దీంతో పాటు కార్యాలయ ఆవరణలో ఆహ్లాదకరమైన



వాతావరణం ఉట్టిపడేలా పూల మొక్కలు, ఉద్యానవనాన్ని ఏర్పాటు చేశారు. వాహనాల నిలుపు స్థలాన్ని కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. కార్పోరేషన్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీటి సౌకర్యం మరుగుదొడ్లను కూడా ఏర్పాటు చేశారు. భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని తగు జాగ్రత్తలు తీసుకుంటూ అత్యాధునిక హంగులతో నూతన కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో సుమారు రెండు వేల మందికి భోజనాలను కూడా కార్పోరేషన్ అధికారులు ఏర్పాటు చేశారు.

# రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

▶▶ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ ధన్యవాదాలు ▶▶ మహేశ్వరం నియోజకవర్గ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్

బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 05): గత 30 సంవత్సరాల నుండి ఎస్సీ రిజర్వేషన్లను ఏబిసిడిగా వర్గీకరించాలని చేసిన పోరాటంలో భాగంగా నేటికీ తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుగుల రేవంత్ రెడ్డి చట్టసభలో ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిన శుభ సందర్భంగా మాదిగల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బడంగ్పేట్ చౌరస్తాలో బుధవారం ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా అసెంబ్లీలో తీర్మానం చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి కార్పొరేషన్ మాజీ మేయర్ టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగురింత పారిజాత నర్సింహారెడ్డి తో సీనియర్ నాయకుడు జంగయ్య తో పాటు క్యారగారి శ్రీధర్ పలువురు నాయకులు కలిసి బుధవారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ బందారి మనోహర్, నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సమత, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుభాన్ యాదవ్, నియోజకవర్గ ఎస్సీ డిపార్ట్మెంట్ అధ్యక్షులు క్యారగారి శ్రీధర్ నాయకులు,



బాలింగాన్ని జంగయ్య, జంపయ్య, ఎర్ర జైహింద్, శ్రీనివాసరెడ్డి, గట్టు బాలకృష్ణ, పుట్టగోళ్ళ జగన్, మదారి శ్రీనివాస్ కుమార్, నిరుడు శ్రీరాములు, ఉమేష్, గిరి ముదిరాజ్, తిరుమలేష్, భాను ప్రసాద్, సోమేష్, బోర్ర రమేష్, జొన్నాడా సురేందర్,బొమ్మని దయానంద్, సీనియర్ నాయకురాలు అమృత నాయుడు, ఇక్కే శ్రీనివాస్, మధు, కుమార్, కార్యకర్తలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల రిజర్వేషన్లు 9 నుండి 11 శాతానికి పెంచాలి

▶▶ మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం ▶▶ వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్



శాబాద్ మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి ) : మాదిగల రిజర్వేషన్లు 9 శాతం నుండి 11 శాతానికి పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ శాబాద్ మండల

▶▶ శాబాద్ నుండి నాగర్ గూడ వరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగలు అందరూ ఏకమై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావుల విగ్రహాలకు నివాళులర్పించారు. అనంతరం మాదిగల కోసం,ఎస్సీ వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. డప్పు వాయిద్యాలతో నృత్య ప్రదర్శనలు చేస్తూ శాబాద్ నుండి నాగరగూడ చౌరస్తా వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ మాదిగల రిజర్వేషన్లు 9 శాతం నుండి 11 శాతానికి పెంచాలని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల లో వర్గీకరణ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మైనర్లు వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు : ట్రాఫిక్ సీఐ ఎస్.వెంకటేశం

చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 5): మైనర్లు వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సీఐ ఎస్.వెంకటేశం అన్నారు. బుధవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో ట్రాఫిక్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని 12వాహనాలు, మైనర్లు డ్రైవింగ్ చేసిన 3వాహనాలను సీజ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, మైనర్లు వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్ తప్పకుండా ఉండాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. తోటి ప్రయాణికులకు ఇబ్బందులు



కలిగించేలా డ్రైవింగ్ చేస్తే చర్యలు తీసుకుంటామని, వాహనాలకు లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్ వెంట ఉంచుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు. ఈతనిఖీలో ట్రాఫిక్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి

▶▶ కందుకూరు రెవెన్యూ డివిజన్ అధికారి జగదీశ్వర్‌రెడ్డి

▶▶ ఆర్డీవో కార్యాలయంలో డీఎల్‌పీఓ,ఎంపీడీవోలు, తాహసీల్దార్లు, ఎంపీవోలతో సమావేశం



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 05): స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు పరిశీలించాలని ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి సూచించారు. బుధవారం కందుకూరు రెవెన్యూ డివిజన్‌లోని డీఎల్‌పీవో, ఎంపీడీవోలు, తాహసీల్దార్లు, ఎంపీవోలతో ఆర్డీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సమగ్ర ఓటరు తయారు చేయాలని, పోలింగ్ బూత్‌లలో కనీస అవసరాలైన విద్యుత్,టాయిలెట్స్, మంచి నీరు, ర్యాంపు వంటి వి ఏర్పాట్లు చేయాలన్నారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ సిబ్బంది గుర్తింపు, శిక్షణ ఏర్పాట్లను చూడాలని ఆర్డీవో అధికారులకు సూచించారు.

## ఆపదలో ఉన్నవారికి సహాయం అందించాలి

–జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 5): ఆపదలో ఉన్నవారికి తమవంతు సహాయం అందించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని కమ్మెట గ్రామానికి చెందిన గొల్లగూడెం యాదయ్యకు బ్రెయిన్‌లో బ్లడ్ క్లాట్ అయ్యి చికిత్స పొందుతున్నాడు. ఆర్థిక పరిస్థితి బాగలేనందున వైద్య ఖర్చుల కోసం తనవంతు సహకారంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి ఆర్థిక సాయం చేసి మానవత్వం చాటుకున్నారు. ఆపదలో ఉన్న వారికి మానవత్వ దృక్పథంతో ముం దుకు రావాలని, తమకు తోచినంత సహాయం అందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ప్రతిష్టాత్మక నిర్ణయాలు తీసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం


యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు గొల్లూరి



మహేశ్వరం, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 05): కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రతిష్టాత్మక నిర్ణయాలు తీసుకుంటుందని మండల యూత్ కాంగ్రెస్ నాయకులు రాజు గొల్లూరి తెలిపారు. అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణకు తీర్మాణం చేసిన సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం భవిషత్ తరాలకు అనుగుణంగా పనిచేస్తుందని రాజు అన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాకి ఈశ్వర్,ఆవుల యాదయ్య, లాజర్, ఆలే కుమార్, రాజు నాయక్, కుమార్, ఎండి ఆదిల్, చేపంగి ప్రవీణ్, శ్రీశైలం, శివ, నాగేందర్ నాయక్, కర్బుడ శివ, యూత్ కాంగ్రెస్ నాయకులు ఒగ్గు శ్రీకాంత్, శ్రీను, గణేష్, జగదీష్, శ్రీను, రాఘవేందర్, రమేష్, సుధాకర్, సేవాలాల్ నాయకులు హరికృష్ణ, అనుబంధ సంస్థ నాయకులు పాల్గొన్నారు.

# సీఎం నోటి నుంచి మాట వస్తే జీవో కావాలి కానీ జోక్ అవుతుంది

▶▶ రేవంత్ సర్కార్ మాయమాటలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారు ▶▶ నవాబు పేట్ రైతు దీక్షలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





నవాబు పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 05)ః ముఖ్యమంత్రి నోటి నుండి,ఏదైనా మాట వస్తే అది జీవో అవుతుండే అని కానీ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుంచి ఏదైనా మాట వస్తే అదిజోక్ గా మారుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. బుధవారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట మండల కేంద్రంలో రైతు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె రైతులతో ముఖాముఖి మాట్లాడి ప్రభుత్వ తీరును తప్పుపట్టారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి చేయలేదని వెంటనే ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్‌చేశారు. బి ఆర్ ఎస్ హయాంలో రైతులకు రైతు బంధుఅందించామని కానీ ఈ ప్రభుత్వం మాటలకే పరిమితంఅవుతుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్, యువ నాయకుడు కార్తీక్ రెడ్డి, మాజీ టీఎస్ ఈ డబ్ల్యూ డి సి ఛైర్మన్ నాగేందర్ గౌడ్,మాజీ జడ్ పి వైస్ ఛైర్మన్ విజయ్ కుమార్, మాజీ బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్,మండల పార్టీ అధ్యక్షులు దయాకర్ రెడ్డి ,విజయ్, భరత్ రెడ్డి,పూరషోత్తం చారి,మహమ్మద్ గౌస్,నరేందర్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, సంతోష్, పార్టీ నాయకులు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# సూర్య నేటి దినపత్రిక ప్రజల పక్షాన... నిబద్ధతతో ముందుకు..!

▶▶ సన్నిదిరాజు భాస్కర్ రావు ▶▶ నూతన 2025 సూర్య డైరీ ఆవిష్కరణ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 05)ః మేడ్చల్ జిల్లాలోని కీసర మండల కేంద్రంలో సూర్య నేటి దినపత్రిక కార్యాలయంలో నూతన 2025 సూర్య డైరీ ఆవిష్కరణ బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సూర్య నేటి దిన పత్రిక నెట్‌వర్క్ ఇంచార్జ్ సన్నిదిరాజు భాస్కర్ రావు ముఖ్య అతిథిగా హాజరై, మేడ్చల్ బ్యూరో ప్రతినిధి కుమ్మరి రాఘవేందర్ మరియు మేడ్చల్ జిల్లా ఇంచార్జ్ పన్నాల బాల్ రెడ్డి సమక్షంలో డైరీను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సన్నిదిరాజు భాస్కర్ రావు మాట్లాడుతూ... సూర్య నేటి దినపత్రిక ప్రజల పక్షాన నిలబడి, వారి నిత్య జీవన సమస్యలను వెలుగులోకి తేవడం మా ప్రధాన లక్ష్యం. 2025 డైరీ కూడా అదే గుణాత్మకతను ప్రతిబింబించేలా రూపొందించబడింది. ఇది పత్రికా రంగంలోని ప్రతి ఒక్కరికీ ఉపయోగకరంగా నిలుస్తుంది అని తెలిపారు.మేడ్చల్ జిల్లా ఇంచార్జ్ పన్నాల బాల్ రెడ్డి మాట్లాడుతూ, సూర్య డైరీ ప్రతి సంవత్సరం నాణ్యత పరంగా ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుకుంటూ వస్తోంది. నూతన సంవత్సరంలో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షిస్తున్నాం అని అన్నారు.కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గంలోని కీసర మండల సూర్య



విలేకరి కర్రె గణేష్, మేడ్చల్ మండల జర్నలిస్ట్ గడ్డం శివకుమార్, ఉమ్మడి షామీర్ పేట్ మండల విలేకరి తాటికొండ రవి గౌడ్, ఘట్కేసర్ మండల విలేకరి గుర్రం రమేష్, పోచారం మున్సిపల్ విలేకరి లంబ రాజు యాదవ్, మేడిపల్లి మండల విలేకరి దబ్బెటి నర్సయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.పత్రికా రంగ అభివృద్ధి, పరస్పర సహకారం, మరియు సమచార నాణ్యత పెంపొందించడానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని విలేకర్లు అభిప్రాయపడ్డారు.

# ఉద్యమకారుల హక్కుల కోసం మరో ఉద్యమానికి పిలుపు

**ఆత్మీయ సమావేశంలో పెద్ద ఎత్తున హాజరైన ఉద్యమకారులు**





తాండూర్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 05 )ః తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం నాడు తాండూర్ పట్టణంలోని భాష్యం కళాశాలలో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అమరుల కు నివాళులర్పించి కుటుంబాలకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగి పది సంవత్సరాలు గడుస్తున్నా ఉద్యమకారులకు సముచిత న్యాయం గౌరవం స్థానం దక్కకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని ఉద్యమకారుల సంక్షేమ నిధిని మంజూరు చేసి తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి నిర్మాణం కోసం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులకు విస్మరించకుండా సముచిత న్యాయం నామినేట్ పదవులు తెలంగాణ ఉద్యమం సమయంలో సమయంలో కోల్పోయి నిరుద్యోగులుగా ఉన్నారో వాళ్లని సత్వరమే ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. త్వరలో ఉద్యమకారుల ఐక్యవేదిక నియోజకవర్గం మండలాల కమిటీలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సంజయ్ గౌడ్, కేశవులు, యు రమేష్ కుమార్, కమల్ అత్తర్, పార్యాద రామకృష్ణ, ఫిరోజ్ ఖాన్, అవే చావుస్, జిలాని, పాష, వాజిద్, శ్రీనివాస్ రెడ్డి, మోయిస్,బంటారం బద్దేశ్వర్, ప్రవేట్ లెక్చరర్స్ వసంత్, మహేందర్ రెడ్డి, వెంకట్ రాములు, తెలంగాణ తంతో నియోజకవర్గ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేలో బీసీ జనాభాను తక్కువ చూపడం సరైంది కాదు



కొడంగల్, ఫిబ్రవరి 5 (మేజర్‌న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో బీసీ జనాభాను తక్కువ చూపడం సరైంది కాదని, రాజకీయ కుట్రలో భాగమేనని ముదిరాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూర వెంకటయ్య, కొడంగల్ నియోజకవర్గ ముదిరాజ్ సంఘం నాయకులు నర్సిములు, బాల్‌రాజ్, బాబయ్యనాయుడు, కుంద్రు నర్సిములు, కిష్టప్ప, సతీశ్‌ముదిరాజ్, రాంచందర్, గోపాల్, భీమయ్య, కిష్టయ్య, శేఖర్ ఆరోపించారు. బుధవారం వారు కొడంగల్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కోటి 92 లక్షల జనాభా ఉన్న బీసీలను కోటి 40 లక్షలుగా చూపడంలో ఆంతార్యం ఏంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వే తప్పుల తడకగా ఉందని, తిరిగి రీ సర్వే చేయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ముదిరాజ్‌ల సత్తా ఏంటో చూపిస్తామన్నారు. 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుల సర్వే కంటే 2024లో బీసీ జనాభాను తక్కువ చూపించడం విడ్డూరంగా ఉందన్నారు. పదేళ్లలో 2014 సర్వే ప్రకారం 2024 వరకు ఒక్క బీసీ పుట్టలేదా అని ప్రశ్నించారు. సర్వే చేయడం ఓటు బ్యాంకు రాజకీయం కోసమే తప్ప బీసీలకు ఒరగబెట్టిందేమి లేదని విమర్శించారు. సమావేశంలో ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# దొడ్డు వడ్ల సాగుకే రైతులు మొగ్గు...



పెద్దేముల్ , మేజర్‌న్యూస్(పిబ్రవరి 05): ఈ ఏడాది యాసంగి వరి సాగుల్లో వందకు వంద శాతం రైతులు దొడ్డు వడ్ల సాగుపై ఆసక్తి చుపుతున్నారు.ఈ విషయమై మండల వ్యవసాయ శాఖ అధికారులకు అడుగగ రైతులు దొడ్డు వడ్ల సాగు చేయడం జరుగుతుందని తెలియచేశారు.గతంలో సన్న వడ్లు వేస్తే పంటకు రోగాలు పడటం ... దిగుబడి రాకపోవడం ... పెట్టిన పెట్టులు పైకి రావడంతో రైతులు దొడ్డు వడ్ల సాగు చేయడం జరుగుతుందని ఏఓ పావన్ తెలియచేశారు.గతంలో కంటే ఈ ఏడాది పంట సాగు కూడ పెరిగిందన్నారు.గతంలో 2వేలకు పైగ సాగు అవుతే , ఈ ఏడాది యాసాంగిలో సుమారు మూడు వేల ఎకరాల వరకు సాగవుతుందని అధికారులు తెలియచేశారు.ముఖ్యంగా మండలంలోని జనగాం, గాజీపూర్, మంబాపూర్, దుగ్గాపూర్, మారేపల్లితండా, బుద్దారం, పెద్దేముల్,రుక్మాపూర్, ఖాణాపూర్, మన్‌సాన్‌పల్లి, చైతన్యనగర్‌తో పాటు పలు గ్రామాలల్లో రైతులు వరి సాగు చేయడం జరుగుతుందన్నారు.రైతులు సాగు చేసిన పంట వివరాలను కూడ నమోదు చేయడం జరుగుతుందని ఏఓ తెలియచేశారు.

# సీఎం రేవంత్ రెడ్డి, మందకృష్ణ మాదిగ, ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 05)ః ఎస్సీ వర్గీకరణ కోసం మంత్రివర్గం ఆమోదం తెలిపిన నేపథ్యంలో కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణను కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అమలు చేయడం ఎంతో ఆనందంగా ఉందని పలువురు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, కాంగ్రెస్ బ్లాక్ టు అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్, ఎస్టి సెల్ కాంగ్రెస్ నాయకులు రవీందర్, శ్రీనివాస్ నాయక్, ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి మొగులయ్య, మండల కాంగ్రెస్ నాయకులు, ఎమ్మార్పీఎస్ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ కొత్త అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్‌కు ఘన సన్మానం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(ఫిబ్రవరి 05)ః మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన బుద్ధి శ్రీనివాస్ కు పార్టీ సీనియర్ నేతలు ఘనసన్మానం అందజేశారు. బుదవారం తూముకుంటలోని ఫామ్ హౌస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు పట్లోళ్ల విక్రం రెడ్డి,మాజీ నాగారం మున్సిపల్ ఛైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి, మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొని మేడ్చల్ రూరల్ బీజేపీ అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు పార్టీ బలవృద్ధిపై, భవిష్యత్ కార్యాచరణపై కీలకంగా చర్చించారు. స్థానిక రాజకీయ పరిణామాలు, బీజేపీ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల గురించి నేతల మధ్య విశేష చర్చ జరిగింది. కొత్త నాయకత్వంతో బీజేపీ మరింత బలపడుతుందని నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు.

## గ్యారంటీలు గంగలో కలిపారు, పూటకో మాటతో ప్రజలను మోసం చేస్తున్నారు : కర్నాటి రమేష్ గౌడ్



యాచారం, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 5): ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఏ ఒక్క గ్యారెంటీ సక్రమంగా అమలు చేయకపోవడంతో ప్రజలు కోపోద్రేకులవుతున్నారని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెబుతారని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్ అన్నారు. బుధవారం బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం మాజీ శాసనసభ్యులు మంచి రెడ్డి కిషన్ రెడ్డి ఆదేశాలతో యాచారం మండలంలోని సాయి శరణం గార్డెన్ లో టిఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్ మాట్లాడుతూ... గతం లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచి రెడ్డి కిషన్ రెడ్డి హయాంలో ఎంతో అభివృద్ధి జరిగిందని, ఇప్పుడు ఎక్కడి పనులు అక్కడ నిలిచిపోయాయని, ప్రజా అవసరాలు తీర్చే నాయకులు కరువయ్యారని అన్నారు. నిత్యం ఏదో ఒక అభివృద్ధి పనిలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం నడుము బిగించేదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం వారు చేసిన వాగ్దానాలను కూడా నిలుపుకోలేకపోతున్నారని, ఆరు గ్యారంటీలు అందరికీ అందని ద్రాక్షగా మిగిలిపోయాయని, అర్హులకు ఏ పథకం అమలు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఈనెల 9వ తేదీన యాచారంలోని సాయి శరణం గార్డెన్ లో విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు, ముఖ్య అతిథులుగా టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం మాజీ శాసనసభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు క్యామ మల్లేష్, టిఆర్ఎస్ యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి హాజరవుతారని, బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు అందరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పాచ్య భాష, పిఎసిఎస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ కారింగు యాదయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఓరుగంటి యాదయ్య, శంకర్ నాయక్, మండల పార్టీ సీనియర్ టిఆర్ఎస్ నాయకులు లిక్కి నర్సింహారెడ్డి, మాజీ సర్పంచులు సత్యపాల్, హబీబ్, జగదీష్, నియోజకవర్గ టిఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షుడు ఖాజు మహమ్మద్, టిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మండలి గోపాల్, టిఆర్ఎస్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి వెంకటేష్, సాయికుమార్, శంకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# డప్పులతో మారుమోగిన మండల చౌరస్తా

- 30 సంవత్సరాల పోరాట ఫలితం ఫలించింది
- ఎస్సీ వర్గీకరణ బిల్లుఆమోదించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదములు మండల ఎంఆర్పిఎస్ నాయకులు
- మాకు రావలసిన పూర్తి వాటా వచ్చేంతవరకు పోరాటమాగదు
- మహేందర్ మాదిగ శంకర్రావు మాదిగ మద్దిలేటి మాదిగ





మొయినాబాద్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 5 ) గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కొరకు తెలంగాణ రాష్ట్రంలో మందకృష్ణ మాదిగ నేతృత్వంలో అలుపెరుగని పోరాటము చేసిన ఎమ్మార్పీఎస్ ఎట్టకేలకు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుతో పాటు దేశ ప్రధాని మోడీని రాష్ట్ర ముఖ్యమంత్రిని కదిలించ గలిగామని మొయినాబాద్ మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు మహేందర్ మాదిగ శంకర్రావు మాదిగ మద్దిలేటి మాదిగ అన్నారు గత నెల రోజుల క్రితం సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పు కు అనుకూలంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తెలిపారు కానీ ఎస్సీ వర్గీకరణ చేయొద్దని రాష్ట్రంలో మాలలు పెడుతున్న మెలికలను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్రంలో ఏకసభ్య కమిటీ వేశారు దేశ అత్యున్నత న్యాయస్థానం ఎస్సీ వర్గీకరణ చేయొచ్చు తెలంగాణ రాష్ట్రంలో మాదిగలు చేస్తున్న పోరాటం న్యాయపరమైందని తీర్పు ఇచ్చినా కూడా కమిటీ వేయడం సరైనది కాదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ లక్ష డబ్బులు వేల గొంతుకల హైదరాబాద్ ఫిబ్రవరి 7వ తారీకు ఉంటుందని ఇచ్చిన పిలుపుమేరకు మండలంలోని ప్రతి గ్రామంలోని మాదిగ లో ఏకమై డప్పులతో ర్యాలీ తీయాలని నిర్వహించారు అయితే ఫిబ్రవరి 4వ తేదీన రాష్ట్ర శాసనసభ ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలపడంతో బుధవారం సాయంత్రం మొయినాబాద్ మండల చౌరస్తాలో రాష్ట్ర శాసనసభ ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం తెలిపినందుకు మండలంలోని మాదిగలంతా పెద్ద ఎత్తున డప్పు దరువులతో మండల కూడలిని మార్మోగించారు ఎన్నో ఏళ్ళ పోరాట ఫలితం ఫలించింది అని మాదిగ నాయకులు మాదిగ సోదరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్లు పంచుకొని ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలిపిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# పేదలను నిండా ముంచిన కేంద్ర బడ్జెట్

- కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా 10న ఇందిరాపార్క్ వద్ద ధర్నా
- సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య

మంచాల, మేజర్ న్యూస్ (పిబ్రవరి 05) : కేంద్ర బడ్జెట్ పేదలను నిండా ముంచిన బడ్జెట్ అని సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కాచం కృష్ణమూర్తి భవన్‌లో మండల కార్యదర్శి రావుల జంగయ్య అద్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పేదల సంక్షేమాన్ని విస్మరించిందని ఆయన విమర్శించారు. పేద ప్రజలకు ఉపయోగకరంగా లేదని, బడా కార్పోరేట్‌లకు అనుకూలంగా ఉందని చెప్పారు. పేదల ఆహార భద్రత కోసం కూడా తగిన నిధులు కేటాయించలేదని పేర్కొన్నారు. పేదలకు వ్యతిరేకంగా ప్రవేశ పెట్టి బడ్జెట్‌కు వ్యతిరేకంగా ఈ నెల 10న ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాకు పేద ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, కూలీలు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ



సమావేశంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు డబ్బికార్ మమత, మార బుగ్గ రాములు, ఆర్ స్వామి, మండల కమిటీ సభ్యులు పోచమోని కృష్ణ, పులగల గోపాల్, డాక్టర్ కొండిగారి బుచ్చయ్య, ఆవుల యాదయ్య, యాట జగన్, పగడాల విజయ, నూకం రవి, నాయకులు కుకుడాల పాపిరెడ్డి, అశోక్ కుమార్, వెంకటేష్, బెల్లి పాండు తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 05) : గండిపేట్ మండల పరిధిలోని మణికొండ మున్సిపాలిటీ మణికొండ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని బుధవారం నియమించారు. ఈ కమిటీ నూతన అధ్యక్షుడు డప్పు కల్యాణ్ మాదిగ, అధికార ప్రతినిధి డప్పు అభిలాష మాదిగ, ఉపాధ్యక్షులు డప్పు అరుణ్ మాదిగ, ప్రధాన కార్యదర్శి జొన్నాడ సందీప్ మాదిగ, కార్యదర్శి మాదాసు లింగం మాదిగ, కోశాధికారి పల్లెవేల వేణు మాదిగ, ప్రచార కార్యదర్శి అనారాల కార్తీక్ మాదిగ, కార్యవర్గ సభ్యులు యాదవల్లి రాము మాదిగ, నర్సింహ్మా తదితరులు ఎన్నికయ్యారు. అనంతరం పుట్ల గారి గణేష్ మాదిగ మాట్లాడుతూ.. వేల గొంతల లక్ష డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు డప్పు నర్సింహ్మా మాదిగ, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా గుడి వద్ద వెంకటేష్ అనే వ్యక్తి ఆత్మహత్య





బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 05): మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ మీర్పేట్ ఓల్డ్ విలేజి లో బుధవారం ఉదయం 11 గంటలకు ముక్కర్ల వెంకటేష్ (50) సర్వోదయ నగర్ కాలనీలో సాయిబాబా గుడి దగ్గర మీర్పేట్ మంత్రాల చెరువు కట్టపై ఉన్న చెట్టుకు తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఫిర్యాదు మేరకు మీర్పేట్ పోలీసులు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే.. ముక్కేర్ల వెంకటేష్ (50)తండ్రి జంగయ్య అనబడే అతనికి వివాహమై ఒక కొడుకు ఒక కూతురు ఉన్నారు. మృతుడు ప్లంబర్గా పనిచేస్తూ ఉంటాడని మృతుడు కొంత కాలంగా మధ్యానికి బానిసై సుమారు నెలరోజుల నుండి ఒంటరిగా మంత్రాల చెరువు కట్ట పైన టాయిలెట్స్ వద్ద మృతుడు (వెంకటేష్)ఉంటున్నాడని మృతుని భార్య వాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పలు విధాలుగా దర్యాప్తు చేస్తున్నామని మీర్పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కీసర నాగరాజు తెలిపారు. మృతిదేవాని పోస్టుమార్టంకు తరలించారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుడు పుట్టగళ్ళ భాస్కర్ భార్య పుట్టగళ్ళ తిరుమలకు నివాళి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 05): మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గుర్రంగూడ కి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు పుట్టగళ్ళ భాస్కర్ భార్య పుట్టగళ్ళ తిరుమల అనారోగ్యంతో ఆసుపత్రిలో మృతి చెందిన విషయం తెలుసుకొని మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వైస్ చైర్మన్ నరసింహారెడ్డి పలువురు కార్యకర్తలు నాయకులు తో కలిసి పుట్టగొళ్ళ తిరుమల పార్థివ దెవానికి నివాళులర్పించారు. పుట్టగోళ్ళ భాస్కర్ ను కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు. మనోధైర్యాన్ని కోల్పోదని ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు గుర్రం లక్ష్మారెడ్డి, ఐలమ్మని లక్ష్మీ, నర్సమ్మ, దిండు శ్రీనివాస్ గౌడ్, జెల్లా రమేష్ గౌడ్, రాఘవేందర్ గౌడ్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

▶▶ సిఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం ▶▶ యాలాల మండల కాంగ్రెస్ నేతలు



యాలాల మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 05): మండల కేంద్రంలో సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని తాండూర్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు అనిల్ కుమార్,యాలాల మండల మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయ్యా గాళ్ళ బీమయ్య, కాంగ్రెస్ నేతలు అన్నారు. తాండూర్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు యాలాల మండల కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడుతూ.. దేశచరిత్రలో దశాబ్దాల నాటి సమస్యకు పరిష్కారం చూపిన పార్టీగా కాంగ్రెస్ పార్టీ చరిత్రలో నిలిచిపోయిందన్నారు.బడుగు బలహీన వర్గాలకు మంచి చేయాలనే ఉద్దేశం లేని విపక్షాలు విమర్శలు చేస్తున్నాయని పేర్కొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పరంగా 42% సీట్లు కేటాయించడం జరుగుతుందని ప్రకటించడం సంతోషంగా ఉందని తెలిపారు. విమర్శలు చేసే ప్రతి పక్ష నాయకులు తమ పార్టీ పరంగా బిసిలకు ఎంత శాతం సీట్లు కేటాయిస్తారని వివరణ ఇవ్వాలని..ప్రతిపక్ష నాయకులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా అనుకున్న విధంగా ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే పూర్తి చేయడం జరిగిందని అన్నారు,కుల గణన సర్వేతో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు సులభంగా ఉంటుందని అన్నారు. ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో బ్రహ్మాండంగా సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని చెప్పారు. గతంలో మాదిరిగా కాకుండా ప్రతి పని పారదర్శకంగా ఆర్థిక శాఖ ఆమోదం పొందిన తర్వాతే ప్రారంభించడం జరుగుతుందన్నారు.ఫేక్ జీవో కాపీలతో ప్రజలను మోసం చేసే నాయకులకు ఇంకా తాండూరు రాజకీయాల్లో స్థానం లేదని అన్నారు.నిత్యం జనాలకు అందుబాటులో ఉండే మనోహర్ రెడ్డి నాయకత్వంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక సీట్లు కాంగ్రెస్ కైవసం చేసుకోవడం ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో యాలాల మండల కాంగ్రెస్ పార్టీ నేతలు,సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల నాయకులు , మాజీ సర్పంచ్ లు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,కాంగ్రెస్ సీనియర్,జూనియర్ నాయకులు,బిసి సంఘం నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గండి చిత్తారమ్మ జాతరకు ఆహ్వానం

**అధికారులకు, నాయకులకు ఆహ్వాన పత్రికలు అందజేత**





శామీర్ పేట,మేజర్ న్యూస్( ఫిబ్రవరి 05): శామీర్ పేట మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం రమేష్ బుధవారం పలువురు అధికారులకు, కాంగ్రెస్ నాయకులకు గండి చిత్తారమ్మ జాతర మహోత్సవానికి ఆహ్వానం అందజేశారు. ఈనెల 9న పొన్నాల గ్రామంలో జరిగే జాతరలో పాల్గొనాలని కోరుతూ, మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలుయాదవ్, శామీర్ పేట తహసిల్దార్ యాదగిరి రెడ్డి, శామీర్ పేట సీఐ శ్రీనాథ్ సహా పలువురికి ఆహ్వాన పత్రికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో తూము కుంట మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, శామీర్ పేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వైఎస్ గౌడ్, మూడు చింతలపల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, పొన్నాల్ మాజీ సర్పంచ్ సత్యనారాయణ, మాజీ ఉప సర్పంచ్ స్వామి రమేష్, ఆప్షన్ సభ్యులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ బిజెపి పార్టీలు రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరించండి

- ▶▶ **స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం సీట్లు కేటాయించండి**
- ▶▶ **42 శాతం సీట్లు కేటాయిస్తాం అని రేవంత్ రెడ్డి చెప్పడం సంతోషకరం**
- ▶▶ **కామారెడ్డి డిక్లరేషన్ అమలుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉండాలి**
- ▶▶ **జాతీయ బిసి కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ కందుకూరి**



తాండూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 05): తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా సీఎమ్ రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం సీట్లు కేటాయిస్తామని సవాల్ ను భారతీయ జనతా పార్టీ భారతీయ రాష్ట్రీయ సమితి పార్టీలు స్వీకరించాలని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గ కన్వీనర్ రాజ్ కుమార్ కందుకూరి పేర్కొన్నారు. బీసీ కులగణన ఎస్సీ వర్గీకరణ పై నిన్న అసెంబ్లీలో జరిగిన చర్చల సందర్భంగా అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం టికెట్లు కేటాయిస్తామని అందుకు బిజెపి టిఆర్ఎస్ పార్టీలు కేటాయించడానికి సిద్ధంగా ఉన్నాయా అని సవాలు విసిరారని అందుకు ప్రతిస్పందనగా బిజెపి టీఆర్ఎస్ మరియు ఇతర అన్ని రాజకీయ పార్టీలు రేవంత్ రెడ్డి చేసిన సవాల్ ను స్వీకరిస్తూ బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ సభలో చెప్పిన విధంగా కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీల రిజర్వేషన్ల చట్టబద్ధత కొరకు కృషి చేయాలని ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేసి తీర్మానించాలని రాజ్ కుమార్ డిమాండ్ చేశారు.

# అజయ్ కుటుంబానికి పరామర్శ

## – కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి భరోసా



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 05): హుస్సేన్ సాగర్ బోటు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన నాగారం నివాసి అజయ్ కుటుంబాన్ని బుధవారం కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి పరామర్శిం చారు. అజయ్ నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కిషన్ రెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఇలాంటి ఘటనలు ఎంతో బాధాకరం. అజయ్ మృతి నన్ను కలచివేసింది. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం. అధైర్యపడకండి అని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ మాజీ అధ్యక్షుడు విక్రం రెడ్డి, నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్ బీజ్జ శ్రీనివాస్ గౌడ్ తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం

## ★ హైకోర్టు న్యాయవాది కడుమూరు ఆనందం



పూడూర్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 05): సుప్రీంకోర్టు తీర్పు అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానంతో ఎస్సీ ఏబిసిడి వర్గీకరణకు శాశ్వతమైన పరిష్కారం దక్కిందని హైకోర్టు న్యాయవాది డిసిసి ఉపాధ్యక్షులు కడుమూరు ఆనందం పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని మన్నెగూడ చౌరస్తాలో డప్పులతో ఊరేగింపుగా వెళ్లి సీఎం రేవంత్ రెడ్డి, మందకృష్ణ మాదిగ,ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి ఏబిసిడి వర్గీకరణ సహకరించి అన్ని పార్టీల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటానికి ఏబిసిడి వర్గీకరణతో మాదిగలకు న్యాయం జరిగిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఫిబ్రవరి 4వ తేదీ చరిత్ర పుటలలో నిలుస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయంతో అన్ని ఉప కులాలకు న్యాయం జరిగిందని తెలిపారు. దళితులు అన్ని రంగాల్లో రాణించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం మెరుగైన అవకాశాలు కనిపిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జేపీసీ నాయకులు దేవనోని గూడ వెంకటయ్య, కుల్కచర్ల పిఎస్ చైర్మన్ మొగులయ్య, మాజీ సర్పంచులు పెంటయ్య, రాములు, శ్యామ్, సిహెచ్ నరసింహా, షకీల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్, డిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, ముక్కంటి, కుల్కచర్ల భరత్, దోమ మల్లన్న, అనంతయ్య, గోపాల్, అజీమ్ పటేల్, కల్లపల్లి బాలయ్య ,సుభాష్ ,మర్రిబందయ్య పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిషేధం పై జీవ మిత్ర ఆర్గనైజేషన్ వారు చేస్తున్న కృషి అభినందనీయం

**డీసీసీబీ చైర్మన్ కొత్తకూర్మ సత్తయ్య**




కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 05): ప్లాస్టిక్ నిషేధం పై జీవ మిత్ర ఆర్గనైజేషన్ వారు చేస్తున్న కృషి అభినందనీయమని హైదరాబాద్ డీసీసీబీ చైర్మన్ కొత్తకూర్మ సత్తయ్య తెలిపారు. మంగళవారం హైదరాబాద్ లో నాంపల్లి కార్యాలయంలో జీవ మిత్ర ఆర్గనైజేషన్ సభ్యులు సాయి భారత్ కుమార్ , ఉత్తమ్ కుమార్‌లు అతన్ని కలసి జ్ఞాపిక ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్లాసిటిక్ నిషేధం పై అవగాహన కల్పించాలని తెలిపారు. మా బ్యాంక్ తరుపున రుణ సహాయం అందిస్తామని తెలిపారు. ప్రజలకు ఉపయోగ పడే కార్యక్రమాలు యువత చేపట్టాలని తాము సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఇఓ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో రామకృష్ణ నాయక్ సన్మానించిన మండల పంచాయతీ కార్యదర్శులు



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 05): వికారాబాద్ జిల్లా ఉత్తమ ఎంపీడీవోగా ఎంపికై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చేతుల మీదుగా బహుమతి పొందిన కుల్కచర్ల మండల ఎంపీడీవో రామకృష్ణ నాయక్ ను బుధవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల పంచాయితీ కార్యదర్శులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణ నాయక్ ను శాలువాతో సన్మానించి మాట్లాడారు. ప్రజలకు మరిన్ని ఉన్నతమైన సేవలు అందిస్తూ ఉన్నతమైన పదవులు పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శులు కరుణాకర్ రెడ్డి, రాజిరెడ్డి, సంతోష్ కుమార్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పేదవాడికి ఇండ్లు మంజూరయ్యేలా చర్యలు చేపడతాం


## జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 05)ః అర్హులైన ప్రతి పేదవాడికి ఇండ్లు మంజూరు అయ్యేలా చర్యలు చేపడుతామని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు.బుధవారం ఇందిరమ్మ ఇళ్ల మంజూరు విధి విధానాలపై హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ పి.వి.గౌతం చీఫ్ ఇంజనీర్ చైతన్య కుమార్ తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ లు, హౌసింగ్, ఎంపిడిఓ, మున్సిపల్ కమిషనర్ లకు పలు సూచనలు సలహాలు చేశారు. హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ పి.వి.గౌతం వికారాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో పారదర్శకంగా ఉండాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మాట్లాడుతూ... ప్రజా పాలనలో భాగంగా 2,57,664 ఇండ్ల కొరకు దరఖాస్తులు వచ్చాయని, 2,46,479 దరాఖాస్తులను పరిశీలనాకై చర్యలు తీసుకోవడం జరిగిందని, సర్వే పనులు పూర్తి దశకు చేరుకున్నాయని తెలిపారు. ఇండ్ల నిర్మాణాలకు మండలానికి ఒక గ్రామం చొప్పున ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. దరఖాస్తుల పరిశీలనలో ఏమైనా తప్పులు దొర్లినట్లయితే తిరిగి పరిశీలిస్తామని తెలిపారు.కలెక్టరేట్ నుండి అదనపు కలెక్టర్ సుధీర్, హౌసింగ్ పిడి ఎ.కృష్ణయ్య, డిఇ , ఏఇ లు పాల్గొన్నారు.

# దేశానికి దిక్సూచిగా నిలిచిన సీఎం రేవంత్ రెడ్డి

★ టీపీసీసీ కార్యదర్శి మహిపాల్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 05)ః బీసీ, ఎస్సీ రిజర్వేషన్లకు నడుము కట్టి అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ గౌడ్ గార్లకు టీపీసీసీ కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా అసెంబ్లీ హాల్లో వారిని మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందనలు తెలియజేసిన మహిపాల్ రెడ్డి, సమాజ హితం కోసం సీఎం రేవంత్ రెడ్డి గారు తీసుకున్న ఈ కీలక నిర్ణయం దేశానికి దిక్సూచిగా నిలుస్తుంది అని వ్యాఖ్యానించారు.

# ప్రిన్సిపాల్ మందలించాడని...
# పాఠశాల భవనంపై నుండి దూకి విద్యార్థి ఆత్మహత్య

## పాఠశాల ఎదుట విద్యార్థి సంఘాల దర్నా






షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 05) : పదవతరగతి చదువుతున్న విద్యార్థి పాఠశాల భవనంపై నుండి దూకి ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన బుదవారం షాద్‌నగర్ పట్టణంలో చోటుచేసుకుంది. బాధిత కుటుంభ సభ్యుల ప్రకారం వివరాలిలా ఉన్నాయి. బీజే పి పట్టణ అధ్యక్షుడు హరిభూషన్ కుమారుడు నీరజ్(14) పట్టణంలోని శాస్త్ర గ్లోబల్ స్కూల్‌లో పదవ తరగతి చదువుతున్నాడు. కాగా ఎప్పటిలాగే బుధవారం పాఠశాలకు వెల్లిన నీరజ్ సాయంత్రం వేళల్లో పాఠశాలల ఆవరణలో తన స్నేహితుడితో మాట్లాడుతుండగా ఇది గమనించిన ప్రిన్సిపల్ వారివురిని తన గదిలోనికి పిలిచి మందలించినట్లు తెలుస్తుంది. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన విద్యార్థి నీరజ్ టాయిలెట్ కోసం వెలుతున్నట్లు చెప్పి మెట్లపై నుండి పైకి వెల్లి రెండవ అంతస్థు నుండి కిందకు దూకాడు. ఇది గమనించిన యాజమాన్యం బాలుడిని వైద్యం కోసం ఆసుపత్రికి తరలించగా అప్పటికే బాలుడు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెబాబయ్య పాఠశాల వద్దకు చేరుకుని ప్రిన్సిపల్ వ్యవహార శైలి కారణంగానే బాలుడు ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆరోపించారు. సంఘటనా స్థలానికి పోలీసులతో పాటు ఎంఈవో మనోహర్ చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు.

**విద్యార్థి సంఘాల దర్నా..**

పదవతరగతి చదువుతున్న నీరజ్ పాఠశాల భవనంపై నుండి దూకి ఆత్మహత్య చేసుకుని మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న విద్యార్థి సంఘాలు పాఠశాల వద్దకు చేరుకుని దర్నా నిర్వహించి ఆందోళన చేపట్టారు. ఎబివిపి, ఎస్ఎఫ్ఐ కి చెందిన విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థి చావుకు కారణమైన ప్రిన్సిపల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు పాఠశాల ప్రిన్సిపల్ నరేందర్‌ను అదుపులోనికి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం విద్యార్థి మృతికి ప్రిన్సిపల్ వేదింపులు కారణమంటూ విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాలలోనికి వెల్లి ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు.



# తీన్మార్ మల్లన్నపై మణికొండ రెడ్డి పౌండేషన్ కేసు నమోదు



మణికొండ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 5)ః రెడ్డిల మనోభావాలను కించపరిచేలా మాటలు మాట్లాడిన ఎమ్మెల్సి తీన్మార్ మల్లన్నపై కేసు నమోదు చేయాలని మణికొండ మున్సిపల్‌లోని మణికొండ రెడ్డి పౌండేషన్ సభ్యులు రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేయగా ఎఫ్ఐఆర్ రిజస్టర్ చేశారు పోలీసులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న భాద్యత గల పదవిలో ఉండి నోటి కి వచ్చినట్లు మాట్లాడటం చాలా ఇబ్బందికరంగా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కుల మతాల కోట్లాటలకు చోటు లేదని కాని తీన్మార్ మల్లన్న వాఖ్యలతో శాంతి భద్రతలకు విఘాతం కావచ్చని అన్నారు. ఇలాంటి మాటలను మల్లి మాట్లాడకుండా చర్యలు తీసుకొవాలని లేనిచో మణికొండలో ముందస్తుగా పోలీసులు శాంతి భద్రత చర్యలు తీసుకొవాలని అన్నారు. ఈ కర్యాక్రమంలో సభ్యులు నరేందర్‌రెడ్డి, రమణారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రపతిరెడ్డి, రామసుబ్బారెడ్డి, సుబ్బారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రామలింగారెడ్డి, శివారెడ్డి, బాల వెంకట్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, అన్వేష్‌రెడ్డి, సైదిరెడ్డి, రాఘవరెడ్డి, కృపాక ర్‌రెడ్డి, దర్మేందర్‌రెడ్డి, రామిరెడ్డి, శ్యామ్‌సుందర్‌రెడ్డి, సాకేద్‌రెడ్డి, గణేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# కేంద్ర బడ్జెట్ పేద, మధ్య తరగతి వర్గాలకు మేలు చేసే విధంగా ఉంది

- మాజీ వైస్ ఎంపీపీ, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు దన్నె భాషయ్య
- ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం
- పాల్గొన్న బీజేపీ మండల అధ్యక్షుడు నూకం రాజు ముదిరాజ్





మంచాల, మేజర్ న్యూస్ (పిబ్రవరి 05) : కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన బడ్జెట్ పేద, మధ్య తరగతి వర్గాలకు ఎంతో మేలు చేసే విధంగా ఉందని మాజీ వైస్ ఎంపీపీ, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు దన్నె భాషయ్య అన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు నూకం రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దన్నె భాషయ్య మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్ ముఖ్యంగా మధ్యతరగతికి చెందిన ఇన్‌కమ్ ట్యాక్స్ చెల్లించే వారికి ఈ బడ్జెట్‌లో వెసులుబాటు కల్పించిందన్నారు. ఏడాదికి రూ. 12లక్షల ఆదాయంలోపు ఉన్న వారికి ఆదాయ పన్ను మినహాయింపు కల్పించిందని, దీనివల్ల సగటున 80 నుంచి లక్ష రూపాయల ఆదాయం వారికి మిగులుందన్నారు. రైతులను దృష్టిలో పెట్టుకొని ఆర్థికంగాఆదుకునేందుకు కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా ఐదు లక్షల వరకు రుణం పొందే అవకాశం కేంద్రం కల్పించిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేయాల్సిన పనులు చేయకుండా ప్రజలను తప్పుదారి పట్టిస్తుందని, కేంద్ర ప్రభుత్వం పేద మధ్య తరగతి ప్రజల అభివృద్దిని దృష్టిలో పెట్టుకొని వారి సంక్షేమం కోసం చనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రకాశ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు చివిరాల పాండు, సీనియర్ నాయకులు నరేందర్ గౌడ్, ఐలయ్య, బీజేవైఎం మండల కార్యదర్శులు దండేట్కర్ విజయ్, గొర్రెపాటి వినోద్, యువ నాయకులు సురేష్, పూర్ణచందర్, ప్రసాద్ రెడ్డి, పవన్ మహేష్, నాని తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన చరిత్రాత్మకం

జిల్లేడు చౌదరి గూడ, ఫిబ్రవరి5(మేజర్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కుల గణన దేశంలోనే చరిత్రమకమని కాంగ్రెస్ తాలూకా బీసీ సెల్ ఆద్యక్షుడు నాయినోనిపల్లి చంద్రశేఖర్ తెలిపారు. గతంలో బీ ఆర్ ఎస్ అన్ని వర్గాలకు అన్యాయం చేసిందని అన్నారు. గతంలో సమగ్ర సర్వే చేసి బయటికి ప్రకటించలేదని తెలిపారు. ఈ మేరకు మంగళ వారం కుల గణన చేపట్టినందుకు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ , రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షుడు నూతి శ్రీనివాస్ గౌడ్ ను ఈ మేరకు హైద్రాబాద్ లో కలిసి సన్మానించారు. కార్య క్రమంలో నాయకులు వెంకట రమణ,పెంటయ్య, శ్రీధర్, వెంకటేష్, బసప్ప, మల్లేష్, గోవర్ధన్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం




## – కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి
## – టీపీసీసీ కార్యదర్శి ధారాసింగ్

పెద్దేముల్ , మేజర్‌న్యూస్(పిబ్రవరి 05): సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని , కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ కార్యదర్శి ధారాసింగ్ అన్నారు.బుదవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని బస్టాండ్‌లో బీసీ కుల ఘణన, ఎస్సీ వర్గీకరణ చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతురెడ్డి, తాండూరు ముద్దు బిడ్డ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాహూల్‌గాంధీ ఎన్నికల సమయంలో బీసీ కుల ఘణన జనాభా పరంగా రిజర్వేషన్‌లను పెంచుతాయని ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం జరిగిందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి సమగ్ర సర్వే చేసి 43 శాతం రిజర్వేషన్‌లు అసెంబ్లిలల్లో తీర్మణం చేయడం జరిగిందన్నారు. కేంద్రానికి బీసీ లపై చిత్త శుద్ధి ఉంటే కేంద్రంలో కూడ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ , ఏబిసీడి వర్గీకరణ బిల్లు అసెంబ్లిలో తేవడం రేవంతురెడ్డి కృషి అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ అధ్యక్షురాలు శోభరాణి,తాండూరు నియోజక వర్గ ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములు,టీపీసీసీ మైనార్టీ రాష్ట్ర కన్వీనర్ రియాజ్,మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్, తట్టెపల్లి పీఏసీఎస్ డైరక్టర్ ఉప్పరి మల్లెశం, మండల కో– ఆక్షన్ మాజీ సభ్యుడు నసీర్,గ్రామ కమిటి అధ్యక్షుడు దాసరి పెద్ద నర్సిములు, ఏఎంసీ డైరక్టర్ పింజరి ఎగ్బాల్,బీసీ సెల్ మండల అధ్యక్షుడు రెగోండి వెంకటయ్య,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేష్,మాజీ సర్పంచ్ ఎర్ర బాలప్ప,మాజీ ఉప సర్పంచ్ గోపాల్‌కృష్ణ,నాయకులు మల్లప్ప, సాయిబాబ, ఆనందచారీ, శివకుమార్, పెంటప్ప, చందు, చంద్రశేఖర్‌తో పాటు పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్‌లను బాధితులకు అందజేత – ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి

పెద్దేముల్ , మేజర్‌న్యూస్(పిబ్రవరి 05): పోగొట్టుకున్న సెల్ ఫోన్‌లను వెతికి వ్యక్తులకు అప్పగించిన సంఘటన బుదవారం పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిదిలో జరిగింది. ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి తెలపిన వివరాలు ఇలా ఉన్నాయి.గత నాలుగు, ఐదు నెలల క్రితం పెద్దేముల్ మండల మధనంతపూర్ గ్రామానికి చెందిన రాథోడ్ థౌర్య నాయక్,అడ్కిచెర్ల గ్రామానికి చెందిన కుంటల బందెప్ప, బుద్దారం గ్రామానికి చెందిన సడక్ నర్సిములులు నాలుగు నెలల క్రితం సెల్ ఫోన్ పోయిందని పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. పెద్దేముల్ పోలీసులు సీఈఐఆర్ అప్లికేషన్ ద్వార మోబైల్ ఫోన్‌ను ట్రాక్ చేశారు.దానిని విచారణ చేసి పట్టుకోని బుదవారం అట్టి యజమానులకు పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి, ఏఎస్ఐ బక్కన్నతో పాటు పోలీస్ సిబ్బంది వారికి పోయిన ఫోన్‌లను రికవరి చేసి అప్పగించడం జరిగిందని ఎస్ఐ తెలియచేశారు.సెల్ పోన్‌లు ఎవరైన దొంగతనం చేసిన, ఎక్కడైన పోగొట్టుక పోయిన వెంటనే పూర్తి వివరాలతో పోలీస్ స్టేషన్‌లో నమోదు చే స్తే అట్టి సెల్ ఫోన్‌ను సీఈఐఆర్ ద్వార పట్టుకోని ఇవ్వడం జరుగుతుందన్నారు.








## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి



దోమ, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 05)ః బీసీలకు జనాభా ప్రతిపత్తికన 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేం తవరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలిపెట్టి ప్రసక్తే లేదని బిజెపి ఓబీసీ దోమ మండల అధ్యక్షుడు గోవర్ధన్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్ర కటనలో మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చినా హామి ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేంతవరకు బీసీలు ఊకుండె ప్రసక్తే లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పిస్తాం కానీ రిజర్వేషన్ల అమలు రాజ్యాంగ పరిధిలో ఉండడం అనేది విడ్డురంగా ఉందన్నారు. 2014లో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సర్వే కన్నా 2024లో ఒక లక్ష అరవై వేల పైన ఎస్సీ జనాభా, 21 లక్ష బీసీ జనాభాను తక్కువ చేసి చూపిస్తూ అప్పుడు 8 శాతం ఉన్న ఓసి జనాభాను ఇప్పుడు 15 శాతం పెంచుతూ 16 లక్షల ఓసీ జనాభా ఈ సర్వేలో పెరిగిందని చూపడం కాంగ్రెస్ ప్రభుత్వానికి విడ్డూరంగా ఉందన్నారు. ఈ డబ్ల్యూ సి కోటాను దక్కించుకోవడం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పన్నిన కుట్రలో బాగామే అన్నారు. 10 సంవత్సరాల కాలంలో 2014 సర్వే ప్రకారం 2024 వరకు ఒక బీసీ పుట్ట లేదని సర్వే చేయడం ఓటు బ్యాంకు రాజకీయం కోసం తప్ప బీసీలకు ఒరగబెట్టింది ఏమీ లేదు అన్నారు. రాష్ట్రంలో 56.33 బిసిలు ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించడం జరిగిందన్నారు. దానికి అనుగుణంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ అమలు శేషంతవరకు ఊరుకునే ప్రసక్తే లేదు అన్ని తెలియజేశారు.

## మూతపడ్డ ఆధార్ కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మార్వో సాజిదా బేగం

★ నిర్లక్ష్యపు మీ సేవా నిర్వహకులపై అధికారులకు ఫిర్యాదు చేస్తామన్న అధికారులు ★ సూర్య కథనానికి స్పందన



ధారూర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 05)ః మూతపడ్డ ఆధార్ కేంద్రం స్థానిక ప్రజలకు తప్పని తిప్పలు అనే కథనం మంగళవారం సూర్య దినపత్రికలో ప్రచురితం కావడంతో బుధవారం మండల తాహసిల్దార్ సాజిదా బేగం,డిటి విజయేందర్ తో కలిసి ఆధార్ కేంద్రాన్ని పరిశీలించారు. ఆధార్ కేంద్రంలో నిర్వాహకులు వసతులు సరిగా లేవని, సిబ్బంది కూడా లేరని తాసిల్దార్ సాజిదా బేగం గుర్తించారు. ఆధార్ కేంద్రం పనిచేస్తుందా అని నిర్వాహకురాలు జ్యోతి ని అడగగా మొదట పనిచేస్తుందని చెప్పింది.ఆ తర్వాత కొంత సమయానికి పనిచేయడం లేదని ఆమె నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని అధికారులు తెలిపారు.ఆధార్ కేంద్రం, మీసేవ కేంద్రం రెండు ఒక్కరివే కావడంతో నిర్వాహకులు సరిగా పనిచేయడం లేదని ప్రజల నుండి కూడా అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు వచ్చాయని వారు తెలిపారు. వెంటనే పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని డిటి విజయేందర్ తెలిపారు.

# అబద్ధాలతో మోడీ పాలన హేయం : లోక్‌దళ్

హైదరాబాద్ / మేజర్ న్యూస్: దేశంలో, పెదరికం తన హయాంలో పూర్తిగా తగ్గిందని, ప్రధాని అబ ద్దాలను ప్రధాని మోడీ, ప్రచారం చేస్తున్నారని, భారత జాతీయ లోక్ దళ్ పార్టీ. జాతీయ కార్యదర్శి, తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు. పుల్లూరు వెంకట రాజేశ్వర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఎర్పాటు చేసిన మీడియా సమావేశం లొ ఆయన మాట్లాడుతూ, 25కోట్ల మంది ప్రజలు పేదరికం నుండి, సంపన్నులయ్యారని, అబద్దాలను ప్రచారం చేసుకోవడం ఒక్క మోడీ కే దక్కిందని పుల్లూరు ఎద్దేవా చేశారు. నేటికీ బనియా, బ్రాహ్మణ. వర్గాలు అధికారంలో, వ్యాపార సంస్థలు నెలకొల్ప పడం లో, మోడీ స్వీయ నెత్రుత్వంలో ఎలా దేశాన్ని దొసుకోగలుగు తున్నరో న్నారో..మోడీ దేశ ప్రజలకు తెలియజేప్పే భాధ్యత నుండి తప్పించుకుంటూ. చాయ్తి. వాలా, బీసీ పేరుతో మోడీ బానిసలా, తన వర్గాలకు జాతులకు శత్రువు గా మారిన మోడీ చేతు %శ్రీ%ల్లో దేశ పాలన ఇక కొనసాగడం కుదరదని, ప్రమాదం అని,పుల్లూరు హెచ్చరించారు, ఇతర పార్టీల ముఖ్య మంత్రులనూ తనగుప్పిట్లో%ఎఅ% తీసుకుంటున్న మోడీ భవిషత్తులో ఇతర శక్తుల ముగ్గులోకే,మోడీ వెళ్లకత ప్పదని పుల్లూరు జోష్యం చెప్పారు.

## కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ చేసిన తహసీల్దార్ మురళీధర్





కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 05)ః కుల్కచర్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని మండల తహసిల్దార్ మురళీధర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ... విద్యార్థులకు అందిస్తున్న భోజన సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష ఫ్యాడులను పంపిణీ చేసి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవీ కిషన్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## శామీర్‌పేటలో ఫిబ్రవరి 8న జాబ్ మేళా

నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీడీవో మమతా బాయి



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 05)ః శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 8న ఉదయం 10 గంటలకు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మమతా బాయి తెలిపారు. మండల పరిధిలోని ఏడు గ్రామపంచాయతీలకు చెందిన 18 నుంచి 30 ఏళ్ల లోపు నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. అర్హతలు మరియు ఇతర వివరాలకు మండల పరిషత్ కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు.

# ఆలయ నిర్మాణానికి విరాళం

★ కుల్కచర్ల మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 05)ః కుల్కచర్ల మండల కేంద్రంలోని నిర్మిస్తున్న ఓంకారేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి తమ సహాయ సహకారాలు అందిస్తామని కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని మూజాహిద్ పూర్ తన నివాసంలో ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రకాష్, చంద్రకాంత్, నరేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరిగూడ శ్మశానవాటిక సుందరీకరణకు చర్యలు : కార్పొరేటర్ ప్రేమ్ కుమార్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని జెడ్ టీసి చౌరస్తాలో సమీపంలోని ( కోకోకోలా కంపెనీ వెనక భాగాన ఉన్న) ఉప్పరిగూడకు చెందిన గ్రేవ్ యార్డ్ సుందరీకరణకు తగిన చర్యలు తీసు కుంటానని కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన ఈ శ్మశాన వాటికను పరిశీలించారు.ఈ శ్మశాన వాటిక లో సుమారు 12 కరెంట్ పోల్స్ వేయించారు. ఈ శ్మశాన వాటిక ప్రహరీ గోడకు గేటు ఏర్పా టు చేయాలని ఈ సందర్భంగా స్థానికులు, కార్పొరేటర్ ను కోరారు. దీనికి సానుకూలం గా స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ.. తప్పకుండా గేట్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు.

# ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వం సహకరించడం హర్షణీయం - కాంగ్రెస్ నాయకులు




గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 05) : ఎస్సీల ఉపకులాల వర్గీకరణ, సమగ్ర కుల గణనకు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సందర్భంగా, గండిపేట్ మండల, రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని, బండ్లగూడ జాగీర్ బైరాగిగూడలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి బండ్లగూడ జాగీర్ మున్సిపల్ ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీఎస్ కుమార్ క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్సీ ఉపకులాలు, బీసీ సమగ్ర కులగణన, అసెంబ్లీలో ప్రవేశపెట్టడం, దేశంలో మొట్టమొదటి రాష్ట్రం తెలంగాణ అంటూ హర్షం వ్యక్తం చేశారు. అందులో భాగంగా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు శాశ్వత పరిష్కారం తీసుకున్న విధంగా సీఎం నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయమని అందుకు ప్రతి దళితుడు రేవంత్‌రెడ్డికి రుణపడి ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ రిజర్వేషన్ ప్రకారం ఉద్యోగాలు, రాజకీయంగా రిజర్వేషన్లు ప్రతి ఒక్కరికీ వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భోగాల శ్రీనివాస్, కొరివి గణేష్, భోగాల శ్రీకాంత్, దస్తప్ప, శ్రీనివాస్, ప్రసాద్, దళిత సంఘాల నాయకులు, బైరాగిగూడ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణకు అండగా ఉండాలి

**- వట్టినాగులపల్లి బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు బక్కని సాయి**



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 05) : మందకృష్ణ మాదిగకు మాదిగ సోదరులందరూ అండగా ఉండాలని వట్టినాగులపల్లి బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు బక్కని సాయి అన్నారు. ఏళ్ల తరబడి చేసిన పోరాటానికి ప్రభుత్వాలు కదిలాయని గుర్తు చేశారు. అలాంటి మహానీయుడికి మాదిగ సోదరులందరూ అండగా ఉండాలని పిలుపునిచ్చారు.అందులో భాగంగా రాజేంద్రనగర్ మాదిగ సోదరులందరూ భారీ ఎత్తున పాల్గొని డప్పులతో సత్తా చాటాలన్నారు.

# కెనరా బ్యాంక్ సహకారంతో మహిళా సమాఖ్యకు ప్రొజెక్టర్

కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 05): కెనరా బ్యాంక్ సహకారంతో కందుకూరు మండల సమాఖ్యకు సీఎస్ఆర్ నిధులతో 76 వేల 500 విలువగల ప్రొజెక్టర్‌ను అందించారు. బుధవారం మండల సమాఖ్య అధ్యక్షురాలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అక్షయ మూర్తి అందించారు. ఎస్‌హెచ్‌జీ నుండి బుద్ధిమాంద్యం గల వారికి కిట్స్‌ను పీడీ మేడం అందించారు. ఈసందర్భంగా డీఆర్‌డివో డీపీఎం బాల్‌రాజ్ మాట్లాడుతూ... గ్రామ సంఘాలు బలోపేతం కావాలని, ఆదాయాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించాలని, బ్యాంక్ లింకేజీ,సీఐఎఫ్, పీఎంఎఫ్‌ఎంఈలపై దృష్టి సారించాలని అన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ రాధకృష్ణ, ఏపీఎం కవిత, సీసీలు గణేష్, మైసయ్య, రాజబాబు, మాధవి,ప్రభాకర్, యాదయ్య,శ్రీహరి,శ్రీలత,రేణుక, ధనలక్ష్మీ,హైమావతి,రాజేశ్వరీ, మల్లేష్, అధ్యక్షురాలు కుంచం కవిత,వివిధ గ్రామసంఘాల ఏబీలు,వీఏవోలు పాల్గొన్నారు.




# అక్రమ అరెస్టులు సరికాదు

**★ చిత్తాపూర్ మాజీ సర్పంచ్ బొడ్డు నాగరాజు గౌడ్**



మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 05) : మాజీ సర్పంచ్‌ల అక్రమ అరెస్టులు సరికాదని చిత్తాపూర్ మాజీ సర్పంచ్ బొడ్డు నాగరాజు గౌడ్ అన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం చలో అసెంబ్లీకి బయలుదేరుతున్న మాజీ సర్పంచ్‌లను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా నాగరాజు గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మాజీ సర్పంచ్‌లపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. మంచాల మండలంలో దాదాపు రూ. 3కోట్లు చెల్లించకపోవడం దుర్మార్గమైన చర్య అని ఆరోపించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులకు సొంత నిధులు వెచ్చించి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. పెండింగ్ బిల్లులు అందక రాష్ట్రంలోని 12,769 మంది మాజీ సర్పంచ్‌లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడిచిపెట్టారు. అరెస్టు అయిన వారిలో మాజీ సర్పంచ్‌లు జగన్ రెడ్డి, బాల్‌రాజ్, రఘు ఉన్నారు.

# సామాన్యవర్గాల అభ్యున్నతే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం

**- బిజెపి మండలాధ్యక్షులు వడ్ల అరవింద్‌చారి**



నందిగామ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 05): ప్రధాని నరేంద్రమోది నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం సామాన్యవర్గాల అభ్యున్నతే లక్ష్యంగా సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలుచేస్తున్నట్లు భారతీయ జనతాపార్టీ నందిగామ మండల అధ్యక్షులు వడ్ల అరవింద్‌చారి అన్నారు. ఇటీవల కేంద్ర ఆర్థికశాఖమంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో అధిక నిధులు పేద, మధ్యతరగతివర్గాల సంక్షేమానికి కేటాయించడమే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌లో సామాన్యుల సంక్షేమానికి పెద్ద పీట వేయడం పట్ల బుధవారం నందిగామ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు అరవింద్‌చారి ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోది చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లి అశోక్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో అన్ని రాష్ట్రాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ 2025-26లో పేదలు, అణగారిన వర్గాలు, రైతులు, మహిళలు, యువకులు అందరికీ ఎంతో మేలు చేసే విధంగా నిధులు కేటాయింపు జరిగిందన్నారు. ముఖ్యంగా వార్షిక ఆదాయపు పన్ను 12 లక్షలకు పెంచడం ద్వారా వేతన జీవులకు భారీ ఊరట కలిగిందని అన్నారు. ప్లాట్ ఫామ్ వర్కర్స్ కి ఉచిత బీమా సదుపాయం కల్పించడం ద్వారా మధ్యతరగతి కుటుం బాలకు ఆర్థిక చేయూతనిస్తుందన్నారు. భారత ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ఈ బడ్జెట్లో 1.45 కోట్ల రూపాయలు కేటాయించడం ద్వారా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడం కోసం అనేక సంస్కరణలు తీసుకురానుందని అరవింద్‌చారి, అశోక్‌గౌడ్‌లు వివరించారు. కిసాన్ క్రెడిట్ కార్డు లిమిట్ 3 లక్షల నుండి 5 లక్షలకు పెంచిందని, వ్యవసాయ ఉత్పాదకత తక్కువగా ఉన్న 100 జిల్లాలలో దిగుబడి పెంచే విధంగా ప్రధానమంత్రి ధన-ధాన్ కృషి యోజన పథకం కోసం వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించడం శుభ పరిణామన్నారు. అధిక దిగుబడి నిచ్చే చీడపీడలను తట్టుకునే కొత్త వంగడాలను అభివృద్ధి చేసేందుకు జాతీయ కమిషన్‌ను ఏర్పాటు చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. గతంలో ప్రధానమంత్రి ప్రకటించిన విధంగా కిసాన్ సమ్మాన్ నిధికి 60 వేల కోట్ల రూపాయలు కేటాయించి రైతుల ఖాతాలను ప్రతి సంవత్సరం 10వేల రూపాయలు రైతు పెట్టుబడికి జమ చేయనున్నారు.దేశంలోని 50 వేల పాఠశాలలో అటల్ టింకరింగ్ యోజన ద్వారా బ్రాడ్బండ్ సేవలను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురానుందని అన్నారు.ఎస్సీ, ఎస్టీ, మహిళా పారిశ్రామికవేత్తలకు రెండు కోట్ల వరకు ఋణ సదుపాయం ఏర్పాటు చేయనుందని అన్నారు. స్టార్ట్ అప్ కంపెనీలకు 10 కోట్లుగా ఉన్న ఋణాలు 20 కోట్లకు పెంచడం జరిగిందన్నారు. సీనియర్ సిటిజన్స్ ఎఫ్డీ లపై వచ్చే ఆదాయానికి టాక్స్ 50 వేల నుండి లక్ష రూపాయల వరకు పెంచడం జరిగిందని అరవింద్‌చారి, అశోక్‌గౌడ్‌లు వివరించారు. .గత 11 సంవత్సరాలుగా నరేంద్ర మోదీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం తీసుకుంటున్న అనేక నిర్ణయాలు భారతదేశం ప్రగతిని సూచిస్తున్నాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు లక్ష్మణ్‌గౌడ్, బిజెపి, బిజెపి మోర్చాల నాయకులు చెన్నయ్య, శ్యామల మల్లేష్,, ప్రవీణ్ గౌడ్, హేమంత్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీను, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పులతడకగా కులగణన సర్వే నివేదిక

**★ బీసీలకు అన్యాయం చేసే దిశగా కాంగ్రెస్ కుట్ర**

**★ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చీరాల రమేష్**



మంచాల, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 05) : తప్పులతడకగా కులగణన సర్వే నివేదిక ఉందని రాజకీయ, విద్యా, ఉద్యోగాలలో బీసీలకు అన్యాయం చేసే దిశగా రేవంత్ రెడ్డి సర్కార్ కుట్రలు పన్నుతోందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చీరాల రమేష్ మండిపడ్డారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 2011 గణాంకాల ప్రకారం తెలంగాణ జనాభా 3.50 కోట్లు ఉండగా , 14 ఏళ్ల తర్వాత చేపట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేలో 3.54 కోట్లు చూపించారన్నారు. కేవలం నాలుగు లక్షలు మాత్రమే బీసీలు పెరిగినట్లుగా చూపించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సర్వేలో 46.25 శాతం తగ్గించి చూపించారని ఆరోపించారు. ఈడబ్ల్యుఎస్ ప్రకారం 10 శాతం కాపాడుకునే కుట్రలో భాగంగా సర్వే రిపోర్టును బయటపెట్టారని పేర్కొన్నారు. 2014లో 7 శాతం ఉన్న ఓసీ జనాభాను ప్రస్తుతం 15.79శాతం పెంచి చూపించారన్నారు. సర్వే తప్పుల తడక ప్రభుత్వం దొల్లతనానికి నిదర్శనమన్నారు. బీసీలను పూర్తిగా అణగదొక్కే కుట్ర జరుగుతుందన్నారు. బీసీ రిజర్వేషన్ పూర్తిగా గందరగోళం చేసే దిశగా ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని విమర్శించారు. బీసీలకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్‌పై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## యాదవ సంఘం మండల కమిటీ ఎన్నిక




కొడంగల్, ఫిబ్రవరి 5 (మేజర్ న్యూస్): యాదవ సంఘం మండల నూతన కమిటీని బుధవారం కొడంగల్ పట్టణంలోని రాఘవేంద్ర ఫంక్షన్ హాలులో జిల్లా అధ్యక్షుడు జింకల యాదయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ర్యాలపేట మోహన్‌రావు యాదవ్, అధ్యక్షుడిగా బత్తుల నర్సిములు యాదవ్, ఉపాధ్యక్షులుగా మొగులప్ప యాదవ్, గొల్ల ఆంజనేయులు యాదవ్, గొల్ల వెంకట్రాములు యాదవ్, ప్రధాన కార్యదర్శిగా నర్సిములు యాదవ్, కార్యదర్శులుగా గొల్ల మోహన్ యాదవ్, ఆంజనేయులు యాదవ్, గొల్ల చందు యాదవ్, అంజిలయ్య యాదవ్, గౌరవ సభ్యులుగా గొల్ల ష్ణ, వెంకటప్ప, సత్యనారాయణ, బుగ్గప్ప, శేఖర్, మహేశ్, సలహాదారులుగా కృష్ణ యాదవ్, ఆశప్ప యాదవ్, డాక్టర్ రవీందర్ యాదవ్, బత్తుల మల్లయ్య యాదవ్, నారాయణ యాదవ్‌లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు యాదవ్, ఉపాధ్యక్షుడు పుర్ర రాఘవేందర్ యాదవ్, గోపాల్ యాదవ్, రఘు యాదవ్, దానప్ప యాదవ్, పకీరప్ప యాదవ్, మోహన్‌రావు యాదవ్, కృష్ణయ్య యాదవ్, నారాయణరావు యాదవ్, అల్లాపూరం నర్సిములు యాదవ్, యాదగిరి పటేల్, నర్సిములు యాదవ్, రామకృష్ణ యాదవ్, మన్నె బస్వరాజ్ యాదవ్, వెంకటేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.